# భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




### పెండింగ్లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం

### మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక

### అంతర్గాంలో భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్

**చేగుంట, ఏప్రిల్ 23 సిరి న్యూస్**

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మండలంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఆర్డిఓ జయచంద్ర రెడ్డితో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం2025 అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 28 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఎవరు ఎన్ని రోజులలో పరిష్కరించాలి, అది పరిష్కారం కాకుంటే ఎలా అప్పీల్ కు వెళ్లాలని దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని, సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా, డివిజన్, మండల్ స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ అధికారికి, జిల్లా కలెక్టర్ కు అధికారాలను అప్పగించిందని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలో పేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.మనిషికి ఆధార్ కార్డు లాగా...భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని కలెక్టర్ తెలిపారు. దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని, ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలుఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యా నల్ లో అప్పీల్ చేసుకోవచ్చని,భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం రూ. 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వాంసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దే శించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుం టారని లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగు తుందని, భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారని,పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరి ష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశంకల్పించిందని అన్నారు.పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. భూ భారతి చట్టం పై రైతులందరికీ అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలుఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి జయచంద్రారెడ్డిచేగుంట తహసిల్దార్ శ్రీకాంత్,, మండల్ స్పెషల్ ఆఫీసర్ హైమావతి,మండల వ్యవసాయ అధికారిహరిప్రసాద్, ఏ పి ఏం నర్సమ్మ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, భాగ్యరాజు, రాజగౌడ్, నాగభూషణం, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, రైతులు,పాల్గొన్నారు.

# రాద్ధాంతం చేయడం బీఆర్ఎస్కు సమంజసమా?

**నార్సింగి, ఏప్రిల్ 23 సిరి న్యూస్:**



మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పై మ్యాకల నర్సింగ్ రావు సోషల్ మీడియా లో అసభ్యకరంగా పోస్టు చేయగా అతని పై రామాయంపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి నర్సింగ్ రావు ను పరామర్శించంది. ఈ విషయం పై స్పందిస్తూ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అంచనూరి రాజేష్ విలేఖరుల తో మాట్లాడారు. ఆ విషయాన్ని రాద్ధాంతం చేస్తూ నర్సింగ్ రావు ను వెంట బెట్టుకును కేటీఆర్ ను కలవడం, అక్కడ పరామర్శిస్తూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ఎంత వరకు సమంజసం అని పద్మా దేవేందర్ రెడ్డి ని ప్రశ్నిం చారు. చట్టం అందరికీ సమానమని, ఒక వేళ కాంగ్రెస్ నాయకులు అగౌరవమైన పోస్టులు వేస్తే మీరు సహిస్తారా అని అడిగారు. మరో సారి ఎవరైనా మైనంపల్లి కుటుంబం పై, కాం గ్రెస్ నాయకుల పై అసభ్య పోస్టులు పెడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవులు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు వినోద్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీని బైక్తో ఢీకొట్టిన మహిళ

### అక్కడికక్కడే మృతి చెందిన మంజుల

**చేగుంట ఏప్రిల్ 23 సిరి న్యూస్**



మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలోని సబ్ స్టేషన్ (రెడ్డి పల్లి )దగ్గర మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, గాజుల రామారం పట్టణానికి చెందిన కమ్మరి మంజుల (44) తన ఆక్టివా (బైక్)మీద రామయం పేట్ నుండి హైదరాబాద్ కు తిరిగి వెళుతుండగా మార్గమ ధ్యం లో చేగుంలో ఉన్న సబ్స్టేషన్ దగ్గర ఆగి ఉన్న లారీని యాక్టివా( బైక్) వెనుకనుంచి ఢీ కొట్టడంతో అక్కడి కక్కడే కమ్మరి మంజుల మృతి చెందారు. విషయం తెలుసుకున్న చేగుంట ఎస్ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

# ఆధార్ విషయంలో గొడవ మీసేవా సెంటర్ పై దాడి

**నార్సింగి ఏప్రిల్ 23 సిరి న్యూస్:**



మీ సేవా సెంటర్ లో ఆధార్ కార్డువిషయంలో గొడవ జరిగి భౌతిక దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసంచేసిన సంఘటన మండల కేంద్రం లో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన అంచనూరి రాజేష్ వృత్తిరీత్యాన్యాయవాది. పట్టణ కేంద్రంలో తన ఆడిస్ తో పాటు తన భార్యకు చెందిన మీ సేవా సెంటర్ నిర్వహిస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నాం 3:25 గం ప్రాంతంలో మండలానికి చెందిన ఆకుల బాబా గౌడ్ మీ సేవా సెంటర్ కు ఆధార్ కార్డు తో వచ్చి, ఆధార్ కార్డు విషయంలో గొడవ కు దిగాడు. రాజేష్ అసభ్య పదజాలం తో దూషిస్తూ భౌతికంగా దాడి చేసి సెంటర్లోని ఫర్నిచర్ ను ధ్వంసం చేశాడని అంచనూరి రాజేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు.

# ద్విచక్ర వాహన ప్రమాదంలో ఒకరు మృతి, ఒకరికి గాయాలు

**నార్సింగి ఏప్రిల్ 23 సిరి న్యూస్ :**

ద్విచక్ర వాహనం డివైడర్ ను ఢీ కొట్టగా ఒకరు మృతి చెంది మరొకరికి గాయాలు అయిన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం అక్బర్ పేట్ భూంపల్లి మండలం చౌదరి పల్లి నివాసి వల్లెపు సంతోష్ (28)ఈ నెల 21 రాత్రి మాచారెడ్డి మండలం, ఎల్లంపేట్ కు చెందిన పెనుగొండ రాజు తో పాటు ద్విచక్ర వాహనం పై గండి మైసమ్మ నుంచి కామారెడ్డి ఆసుపత్రికి బయలుదేరాడు. మార్గ మధ్యంలో వాహనాన్ని అతివేగంగా నడపడంతో జాతీయ రహదారి 44, జప్తి శివునూర్ బ్రిడ్జి వద్దకు చేరుకోగా అదుపు తప్పి డివైడర్ ను ఢీ కొట్టగా వాహనం పై ప్రయాణిస్తున్న ఇద్దరు కింద పడిపోయారు. సంఘటనలో వల్లెపు సంతోష్ తలకు ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలు అవగా, రాజుకు రక్తగాయాలు అయ్యాయి. క్షతగాత్రులకు చికిత్స నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రి కి తరలించగా, తీవ్ర గాయాలైన సంతోష్ కు మెరుగైన చికిత్స కోసం కామారెడ్డి ఆసుపత్రికి తీసుకువెళ్లాలని అక్కడి వైద్యులు సూచించారు. కామారెడ్డి మెడిసిటీ ఆసుపత్రికి తీసుకువెళ్ళిన అనంతరం అక్కడి వైద్యులు పరీక్షించి సంతోష్ అప్పటికే మృతిచెందాడని తెలిపారు. మృత దేహాన్ని పోస్ట్ మార్టం కోసం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రి కి తరలించి మృతుని భార్య శ్రీలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ వివరించారు.